నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 09 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

## రోడ్డు ప్రమాదంలో గీతం విద్యార్థి మృతి



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ఓ పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొనడంతో గీతం విద్యార్థి మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డికి చెందిన ఆకుల అరుణ్ కుమార్ (23) రుద్రారం గీతం యూనివర్సిటీలో ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో హాస్టల్ నుంచి ఇస్నాపూర్‌లోని స్నేహితుని రూముకు బైకుపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని ఇస్నాపూర్ శివారులో గల గురుకులం పాఠశాల నుంచి ఇస్నాపూర్ గ్రామం వెళ్లే దారిలో అరుణ్ కుమార్ రోడ్డు పైకి వస్తుండగా.. ఓ పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొట్టింది. దాంతో అతడిపై నుంచి ముందర టైరు వెనకాల టైరు ఎక్కడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఆకుల ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సై ఆసిఫ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నవభారత్‌లో ఉగాది సంబరాలు

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**



హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సోమవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత హాజరై విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని అందరూ ఆనందంగా ఉండాలని మున్సిపల్ చైర్మ న్ ఆకుల రజిత అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి, డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, గంగరవెని రాజు, పాఠశాల ప్రిన్సిపల్ వినీష్ కుమార్ , ఇంచార్జి జయ టీచర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 12 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు!

### నవతెలంగాణ కథనానికి స్పందన

**నవతెలంగాణ-ఝరాసంగం**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని బిడేకన్నే, క్రిష్ణపూర్, మాచ్నూర్ పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి సోమవారం మెమొలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం'సార్లు రాక.. గేటు ముందే విద్యార్థులు'అనే శీర్షిక కథనం వెలువడింది. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ మెమోలు జారీ చేసినట్లు తెలిసింది. ఇదే విషయమై మండల విద్యాధికారిని వివరణ కోరగా 12 మంది ఉపాధ్యాయులకు షో కాస్ నోటీసులు జారీ కానున్నట్లు తెలిపారు.

## అందరికీ ఉగాది శుభాకాంక్షలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

నియోజకవర్గ ప్రజలందరికీ సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను ప్రార్థించారు.

## డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులకు మరో ఛాన్స్

**నవతెలంగాణ-జోగిపేట**

ఓయూ పరిధిలో డిగ్రీ చదివి ఫెయిల్ అయిన పూర్వ విద్యార్థులు మళ్లీ పరీక్షలు రాసేందుకు ఓయూ అధికారులు వన్ టైం చాయిస్ కింద అవకాశం కల్పించారని స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఎ, బీకాం, బీఎస్సీ ఇతర డిగ్రీ కోర్సుల్లో 2000- 2019 వరకు ఫెయిల్ అయిన వారు ఈనెల 15 వరకు ఫీజు చెల్లించాలని, అపరాధ రుసుంతో ఈనెల 20 నుంచి 22 వరకు చెల్లించవచ్చున్నారు. గతంలో ఒక్కో సబ్జెక్టుకు పదివేల రూపాయలుగా ఉన్న ఫీజును ఇప్పుడు రెండు వేల రూపాయలకు తగ్గించబడిందన్నారు. ఇతర వివరాలకు (9849963988) కళాశాలలో సంప్రదించ వలసిందిగా ఆయన కోరారు.

## ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

**నవతెలంగాణ-కొండాపూర్**

ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, పదిలక్షల ప్రమాద బీమా సౌక ర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మండలంలోని గుంతపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను తెలంగా ణ వ్యవసాయ కార్మిక సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ.. మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవె న్స్ ఇవ్వాలని, ప్రతి కూలీకి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. భూమి లేని పేదలకు రైతు భరోసా మాదిరిగా కూలీ భరోసా ప్రతీయేడు రూ.50,000 ఇవ్వాలన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నా యని, ఉపాధి హామీ నిర్వీర్యం అవుతే పేదల నోటికాడి కూడు లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం పని చేసిన 15 రోజుల్లో కూలీ డబ్బులు ఇవ్వాలని చెబితే 2 నెలలైనా ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్ల కచ్చితంగా ఉంచాలని పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే మట్టిని పూసుకోవాల్సి వస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.800కు పెంచాలని, ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కే రాజయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీలో జియో ట్యాగింగ్ వ్యవస్థను రద్దు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో బేగరి నర్సమ్మ,బోయిని గోపాల్, బలవంత్ రెడ్డి,మాధవరెడ్డి, మన్నె గోపాల్,మధులత, బోయి ని సక్కుబాయి,ముష్టి నర్సమ్మ,పొట్ల చెరువు వనజ, పడమటి వెంకటమ్మ,పట్నం మల్లేశ్వరి, రాగుల జయపాల్ రెడ్డి, మంగలి జనాభాయ్, ముష్టి మల్లేశ్వరి, లింగంపల్లి సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



## భార్య నెట్టేయడంతోనే మల్లేశం మృతి

### వారం క్రితం మృతిచెందిన కేసులో అసలు విషయం వెలుగులోకి..

**నవతెలంగాణ-మర్కుక్**

వారం రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందన ఓ వ్యక్తి కేసులో తన రెండో భార్యే నిందితురాలిగా తేలింది. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన చీకొట్టి మల్లేశం ఈనెల 2న మృతి చెందాడు. అయితే అతని మృతిపై అనుమానం ఉన్నదని కూమారుడు చీకోటి రాజు మర్కుక్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా మృతుడు మల్లేశం రెండో భార్య పుష్పను అదుపులోకి తీసుకొని విచారించగా.. ఆమె అసలు విషయం వెల్లడించింది. 'ఈనెల 1న సాయంత్రం 4 గంటల సమయంలో తన భర్తకు ఫిట్స్ రాగా ఎటువంటి మందులు ఇవ్వలేదు. ఆసుపత్రికి తీసుకు వెళ్లలేదు. మళ్లీ రాత్రి 10 గంటల సమయంలో మరోమారు అతడికి ఫిట్స్ వచ్చింది. దాంతో కోపోద్రిక్తురాలై మల్లేశంను ఉద్దేశిస్తూ.. నువ్వు ఇంకా ఎన్ని రోజులు బతుకుతావు.. తొందర చావు అంటూ బలంగా నెట్టివేసింది. దాంతో మంచానికి బలంగా గుద్దుకోవడంతో.. ఛాతి దగ్గర రక్తం గడ్డకట్టి గదవ నుంచి రక్తం వచ్చి మృతి చెందాడు' అని మృతుని రెండోభార్య ఒప్పుకున్నది. దాంతో ఆమెను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.



## గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

**నవతెలంగాణ-మర్కుక్**

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెన్ రాజ్ పాండరి ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం ఆయనను మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేసి, మండల క్రీడాకారుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి ఎంపిటీసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, ఫంక్షనల్ కమిటీ చైర్మన్ గీస్ మల్లేష్,మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చేన్ రాజ్ కృష్ణ, ,వైస్ చైర్మన్ రవీందర్, ,ప్రధాన కార్యదర్శి ఐలేని యాదవ్, మండ ల క్రీడాకారులు, ప్రభాకర్, హేమంత్ సింగ్, వైకుంఠం ,కిషన్, శేఖర్, అరవింద్ సింగ్, శ్రీకాంత్,కన్న,శ్రీను, కిరణ్ సింగ్,కరుణాకర్, క్రీడాకారులు ,తదితరులున్నారు.

## నామినేషన్లకు ముందే..

# స్పీడ్ పెంచిన అభ్యర్థులు

నామినేషన్ల ప్రక్రియ షురూ కాకముందే ఎంపీ అభ్యర్థులు స్పీడ్ పెంచారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల దాఖలు ప్రారంభం కానుంది. కానీ..! పార్టీలు టికెట్ ప్రకటించిందే మొదలు పార్లమెంట్ ఎన్నికల సన్నాహకాల్లో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో ఉన్న మెదక్, జహీరాబాద్ లోక్‌సభ నియోకజవర్గాలతో పాటు సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న మండలాల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థులు సైతం సమావేశాలు, సమాలోచనలతో బిజీగా ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐఎం అభ్యర్థులు పార్టీ పరంగా లీడర్లు, క్యాడర్‌లో జోష్ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ పరంగా పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం చేస్తునే వ్యక్తిగతంగా ముఖ్యుల్ని కలుస్తూ మద్దతు కూడ కడుతున్నారు. మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ ఉండగా భువనగిరి నియోజకవర్గంలో మాత్రం చతుర్ముక పోటీ తప్పట్లేదు.

- నియోజకవర్గ, మండల స్థాయి..
- ఎన్నికల సన్నాహాక సమావేశాల్లో బీఆర్ఎస్ బిజీ
- కాంగ్రెస్ లీడర్స్, క్యాడర్‌లో జోష్
- ప్రచారంలో దూసుకెళ్తున్న సీపీఐఎం అభ్యర్థి
- వ్యక్తిగతంగా ప్రచారంలో బీజేపీ అభ్యర్థులు

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**



వెంకట్రామిరెడ్డి



గాలి అనిల్‌కుమార్

**ఎన్నికల సన్నాహాక సమావేశాల్లో బీఆర్ఎస్ బిజీ..**

పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేసేందుకు సిద్ధం చేస్తున్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో మెదక్ ఎంపీ అభ్యర్థి మాజీ ఐఎఎస్ అధికారి,ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోకజవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించి మెదక్, జహీరాబాద్ అభ్యర్థుల్ని పరిచయం చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ నియోకజవర్గాల వారిగా కూడా సన్నాహక సమావేశాలు జరిపారు. క్షేత్రస్థాయిలోనూ క్యాడర్, సానుభూతిపరుల్ని యాక్టీవ్ చేసేందుకు మండల, పట్టణ స్థాయిలోనూ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని స్థాయి సమావేశాలకూ మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొంటు పార్టీలో జోష్‌ను నింపే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతు ఉమ్మడి మెదక్ జిల్లాలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లో చర్చకు తీసుకెళ్తున్నారు. మెదక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉన్న దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిని పరిచయం చేయడంతో పాటు ఫీల్డ్‌లో తిప్పుతున్నారు. అంతా తానై హరీశ్‌రావు ఎన్నికల బాధ్యతల్ని చూస్తున్నారు. మరో పక్క జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ సైతం మాజీ మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా మండల స్థాయిలో సన్నాహక సమావేశాలు జరిపారు. అన్ని చోట్ల ఇఫ్తార్ కార్యక్రమాలు నిర్వహించారు.

**కాంగ్రెస్ క్యాడర్‌లో భరోసా..**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చినందున కాంగ్రెస్ క్యాడర్‌లో భరోసా కన్పిస్తుంది. మెదక్, జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు కలిసికట్టుగా పని చేసేందుకు సిద్ధమవుతుంది. మెదక్ అభ్యర్థి నీలం మధు పట్ల అసంతృప్తిగా ఉన్న కాట శ్రీనివాస్ దంపతులతో చర్చలు జరిపి సయోధ్య కుదిర్చేం దుకు ఇంచార్జి మంత్రి కొండా సురేక ప్రయత్నించారు. జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కోసం మంత్రి దామోదర రాజనర్సింహ



సురేష్ షెట్కర్



నీలం మధు

అసెంబ్లీ స్థాయిలో సమావేశాలు జరుపుతున్నారు. నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్‌లో సమావేశాలు, సన్నాహక సభలు జరుపు తున్నారు. రెండు స్థానాల్లోనూ గెల్చి తీరాలనే పట్టుదలను క్యాడర్‌లో నింపుతున్నారు. అభ్యర్థులు సైతం వ్యక్తిగతంగా మద్దతును కూడగొట్టుకు నేందుకు ప్రయత్నిస్తున్నారు. తుక్కు గూడలో నిర్వహించిన రాహుల్ సభకు జన సమీకణలో బిజీగా ఉన్న కాంగ్రెస్ నాయకత్వం రంజాన్ తర్వాత దూకు డు పెంచాలని చూస్తుంది. తుక్కుగూడ సభకు మెదక్ నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకణ చేసిన నీలం మధు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిని ఆకర్షించి అభినందనలు పొందారు. ఇక పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాలని మంత్రులు, అభ్యర్థికి సీఎం రేవంత్ మార్గనిర్దేశం చేశారు. మైనంపల్లి హనుమంతారావు, రోహిత్‌రావు సైతం పార్టీ అభ్యర్థుల గెల్పు కోసం పట్టుదలగా కదు లుతు న్నారు. ఇఫ్తార్ విందులు పెడుతూ మైనార్టీలను ఆకర్షిం చే ప్రయత్నం చేశారు. మెదక్ నియోజకవర్గంలో ఒకే ఎమ్మె ల్యే ఉన్నప్పటికీ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రజల్ని తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారు.

**వ్యక్తులుగా కదులుతున్న బీజేపీ అభ్యర్థులు..**

మెదక్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థులిద్దరూ పార్టీ పరంగా కంటే వ్యక్తిగతంగానే మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు పట్ల ఆశించినంత సానుభూతి కనిపించట్లేదు. దీంతో ఆయన వ్యక్తిగతంగా వివిధ రంగాల వారిగా ప్రముఖుల్ని కలిసి మద్దతు కోరుతున్నారు. మార్నింగ్ వాకర్స్‌ను కలుస్తు న్నారు. ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న ఓటర్లను ఆకట్టుకు నేందకు బీజేపీ, మోడీ పోబియాను ఎక్కిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఉచిత హామీలేవీ అమలు చేయలేదు. పార్టీలో టికెట్ల కోసం పోటీ పడ్డ నాయకులె వ్వరూ ఆయనతో కలిసి పనిచేయట్లేదు. జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్ సైతం మోడీ సభకు భారీ జనసమీకణ చేసిన ప్పటికీ అది ఆయన వ్యక్తిగత ఇమేజీ తప్ప పార్టీ పరంగా బలమేమీ లేదు. పదేళ్ల ఎంపీగా పనిచేసిన ఆయన తనకున్న వ్యక్తిగత పరిచయాలను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ప్రచారంలో భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి..**



జహంగీర్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా వరకూ విస్తరించి ఉంది. జనగాం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న చేర్యాల, కొము రవెల్లి, దూల్మిట్ట, మద్దూరు మండలాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు సోషల్ మీడియాలో సీపీఐ( ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపు కోసం ప్రచారం చేస్తు న్నారు. సోమవారం చేర్యాలలో జనగాం అసెంబ్లీ నియో జకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహి ంచా రు. ఈ సమావేశంలో పాల్గొన్న జహంగీర్ జనగాం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లను కలిశారు. నాలుగు మండలా ల్లోనూ సీపీఐఎంకు బలమైన ప్రజా పునాధి ఉంది. సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా ఆ పార్టీ నుంచి గెలిచిన పరిస్థితి ఉంది. సాంప్రదాయంగా చేర్యాల ప్రాంతం కమ్యూనిస్టు చైతన్యం కల్గి ఉంటుంది. ఈ ప్రాంతంలో సీపీఐఎం అభ్యర్థి పట్ల సానుకూలత కనిపిస్తుంది.

# నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడారు

- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- దేశంలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తాం...
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాజనర్సింహా

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నియంతృత్వ, అహంకారపు, దోపిడి, కుటుంబ పాలనకు ప్రజలు చమర గీతం పాడారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని జీవన్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడారు. విద్య, వైద్య, సామాజిక రంగాల్లో మార్పులు తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఎకరాల భూ పంపిణీ చేసిందన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర కల్పిస్తామన్నారు. రైతు రుణమాఫీకి ఒక కమిషన్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. దేశంలో ఐదు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. ఆశ అంగన్వాడి ఇతర స్కీం వర్కర్లకు రెండింతలు వేతనాలు పెంచుతామన్నారు. పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ చట్టం అమలు చేస్తామన్నారు. విద్యా, వైద్యాన్ని హక్కుగా మారుస్తామన్నారు. ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ.. భూపాల్ రెడ్డి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని మండిపడ్డారు.. అనంతరం సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూకల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, నగేష్ షిట్కార్, చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.48లక్షలు



**నవతెలంగాణ-కొమురవెల్లి**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.48,11,594 సమకూరినట్టు ఆలయ ఈవో బాలాజీ శర్మ సోమవారం తెలిపారు. 12వ చివరి జాతర వారం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసా దాల విక్రయం, విఐపి, వీవీఐపీ దర్శనాలు, అర్చన అభిషేకం, ద్వారా 6వ తేదీన రూ. 3,99,797, 7వ తేదీన రూ.41,11,797, 8వ తేదీన సుమారు రూ.3,00,000 ఆదాయం సమకూరింది.

## తాగునీటిని వృథా చేయవద్దు

**నవతెలంగాణ- గజ్వేల్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటిని వృథా చేయవద్దని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం తన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రత్యేక తాగునీటి సెల్‌ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ప్రజలు నీటిని ఎక్కడా వృథా చేయకూడదని అసలే వేసవికాలం అయినందున ప్రజలకు ఇబ్బందులు వస్తాయని ఆయన చెప్పారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో గ్రూప్ తగాదాలతోనే ఓడిపోయాం

- పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పరిస్థితి రావొద్దు
- ఐక్యంగా పనిచేసి 50వేల మెజార్టీతో అనిల్ కుమార్‌ను గెలిపించాలి
- మాజీ సభాపతి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**నవతెలంగాణ-కల్హేర్**



గత శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించలేదని.. పార్టీలోని గ్రూపులు, తగాదాలు, విభేదాల వల్లే ఓడిపోయామని మాజీ సభాపతి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పరిస్థితి మరోమారు రావొద్దని.. ఐక్యంగా కష్టపడి జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను 50వేల మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా కల్హేర్, పెద్దశంకరంపేట రెండు మండలాలకు చెందిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మాసన్‌పల్లి కూడలిలోని వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ తన పలుకుబడి బలంతో బీఆర్ఎస్‌ను ఓడించలేదని.. బీఆర్ఎస్‌లోని వర్గపోరు, కార్యకర్తల మధ్య విభేదాల వల్లే అధికారం కోల్పోయిందన్నారు. 14 అసెంబ్లీ స్థానాల్లో ఐదువేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఓడిపోయామన్నారు. ఒకవేళ ఆ 14 స్థానాలు గెలిస్తే తమ పార్టీ అధికారంలో ఉండేదన్నారు. కాబట్టి కార్యకర్తలు, నాయకులు విభేదాలు వీడి బూత్‌ల వారీగా ఓట్లు సమీక్షించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న సమయంలో పార్టీకి అండగా ఉంటూ భరోసానివ్వాలని.. అలా కాకుండా ఇతర పార్టీలోకి మారడం సమంజసం కాదన్నారు. ఎంపీ బీ.బీ పాటిల్ గానీ, సురేష్ కుమార్ సెట్కార్‌లు ఖేడ్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రభుత్వంలో.. భూపాల్ రెడ్డి హయంలోనే అభివృద్ధి చెందిందన్నారు. కాబట్టి ఎంపీ ఎన్నికల్లో గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఒకప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలకులు వెనుకబడేసారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నిస్వార్థంగా పని చేసి అభివృద్ధికి బాటలు వేశానన్నారు. నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం, సాగునీటి రంగాల్లో అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిబి పాటిల్ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని రైతులను మోసం చేశారని ఆరోపించారు. గత 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని అన్ని రంగాల్లో పదేళ్లలో చేసి చూపించమన్నారు. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలన్నారు.

అనంతరం గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. గెలిచిన 90 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేసి చూపిస్తామన్నారు. కానీ ఆరు గ్యారెంటీ లేమో గానీ ఒక్కటంటే ఒక్కటి కూడా సరిగా అమలు కావడం లేదన్నారరు. పంటలు ఎండి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. నారాయణఖేడ్ ప్రాంతం నుంచి వలసలు వెళ్తున్నారని వలసర నివారణకు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత సమస్యలను పార్లమెంటులో వినిపిస్తానని.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇక్కడ ప్రాంతంలో పరిశ్రమను తీసుకొస్తానని హామీ ఇచ్చా రు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ నాడు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జంగం శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీలు నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, విజ య రామరాజు, పార్టీ అధ్యక్షులు రామ్‌సింగ్, సంజీవరావు పాటిల్, రైతు సమన్వయ అధ్యక్షుడు దుర్గారెడ్డి, కృష్ణగౌడ్, వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, లక్ష్మి రమే ష్, యూత్ మండలాధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

- ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతా
- బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- భారీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయండి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**నవతెలంగాణ-సంగారెడ్డి, సదాశివపేట**

'ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా. ఒక్క అవకాశం ఇవ్వండి.. గెలిస్తే రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవ చేసి తరిస్తా' అని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణ శివారులోని ఓ ప్రయివేటు హాల్‌లో, అలాగే సదాశివపేట మండల కేంద్రంలోని దుర్గ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆయా మండల విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన మాట్లాడారు. తొమ్మిదేండ్లలో పోని కరెంట్, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎందుకు పోతున్న దన్నారు. కేసీఆరే కావాలి, కరెంట్ రావాలి అని అన్నారు. కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే తనకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు. ఈ జిల్లాకు కలెక్టంగా, జాయింట్ కలెక్టర్‌గా పనిచేశానన్నారు. పార్లమెం ట్‌లో ఒక మాజీ కలెక్ట ర్‌గా, మెదక్ ఎంపీగా అడుగుపెట్టే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కలెక్టర్‌గా పనిచేసే సమయంలో తన దగ్గరికి వచ్చే వాళ్లను తన తోబుట్టువులగా చూశానని, ఎంతో బాధ్యతాయుతంగా పనిచేశానన్నారు.

**ట్రస్ట్ ద్వారా యువతకు అండగా నిలుస్తా..**

తనకు డబ్బు మీద యావలేదని.. పేదలకు సేవ చేయడం మీదనే దృష్టి ఉందని వెంకట్రామిరెడ్డి అన్నారు. తాను చేసే సేవ.. తన తర్వాత కూడా 50 ఏండ్లు పేరు నిలిచి ఉండాలన్నదే తన ధ్యేయమన్నారు. తన ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అండగా ఉంటానన్నారు. యువతకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సదాశివపేట పట్టణ, మండలంలో తనకు భారీ మెజార్టీ వస్తుందని, ఎంపీగా తాను గెలవడం ఖాయమన్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన గులాబీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదాశివపేట బీఆర్ఎస్ ఇలాఖా అని, సంగారెడ్డి నియోజకవర్గంలో సదాశివపేట మండలంలో ఎప్పుడూ భారీ మెజార్టీ అందిస్తున్నదన్నారు.ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతితులుగా వెంకట్రాంరెడ్డితో పాటు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు.. ఎర్రోళ్ల శ్రీనివాస్, పట్నం మాణిక్యం, రాజేశ్వరరావు దేశ్పాండే, కసాల బుచ్చిరెడ్డి, ఆత్మకూర్ నగేష్ హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి నాయకులకు, శ్రేణులకు వారు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. అదే తరహాలో వచ్చే ఎంపీ ఎన్నికల్లో కూడా మరింత ఉత్సాహంతో పని చేసి మెదక్ ఎంపీగా వెంకట్రామి ండ్డిని ఆదరించి, భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తారన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## సామాజిక ఉద్యమాలను బలపరచండి

**నవతెలంగాణ-జహీరాబాద్**

సమాన హక్కుల కోసం సామాజిక ఉద్యమాలను బలపరిచేందుకు విరివిగా విరాళాలను అందజేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర సీఐటీయూ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి నుంచి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమాలను బలపరచాలంటూ సీఐటీయూ మాజీ వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధివే వర్ధంతి ఏప్రిల్ 6నుంచి అంబేద్కర్ జయంతి వరకు సామాజిక సంఘీ భావ నిధిని సమకూరుస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, గిరిజన, బహుజన, మైనార్టీల సమస్యలు పరిష్క రించకుండా.. వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తు న్నాయన్నారు. సామాజిక న్యాయం, మతసామరస్యం, ఆర్థిక సమానత్వం, కుల నిర్మూలన, వంటి లక్ష్యాల సాధన కోసం సీఐటీయూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలను నిర్వహి స్తున్నదన్నారు. కాబట్టి ప్రజలు సామాజిక ఉద్యమాలను బలపరిచి విరివిరిగా విరాళాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆయా పరిశ్రమల ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, గణేష్, సందీప్ రెడ్డి, నాయకులు బాబు, బాల్ రాజు, సూరి, నరేష్, సురేష్, రాజేష్, మహేశ్వర్, పాషా తదితరులున్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎం.హకీమ్

నవతెలంగాణ-హత్నూర

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లోని నర్సాపూర్ నియోజకవర్గ మైనారిటీ విభాగం ఎన్నికల ఇన్చార్జిగా టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.హకీమ్‌ను నియమిస్తూ ఏఐసీసీ మైనారిటీ విభాగం జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా హకీమ్ మాట్లాడుతూ.. తనను నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందుకు ఏఐసిసి మైనార్టీ విభాగం జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్‌కు, సీఎం, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఏ ఫహీంకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డికి, ఏఐసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మెన్ తెలంగాణ ఇన్చార్జ్ శ్రీ ఫర్హాన్ హజ్మీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తన నియామకానికి సహకరించిన మైనార్టీ విభాగం మెదక్ జిల్లా అధ్యక్షులు మజర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు.. కష్టపడి పనిచేస్తానన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గం నుంచి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకల్లో మంత్రి

నవతెలంగాణ-జోగిపేట




రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి తాలెల్మ మాజీ సర్పంచ్ అశోక్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## విష్ణువర్ధన్‌రెడ్డిని అభినందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా విష్ణువర్ధన్‌రెడ్డి వరుసగా 8సార్లు ఎన్నికైన సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని న్యాయవాదుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కాగా కిషన్‌రెడ్డి దృష్టికి న్యాయవాదుల సమస్యలను విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ అధ్యాపకుడి సస్పెండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ గౌడ్.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడని పండరినాయక్, ఎల్లయ్యలు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. అయితే ఈ ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు విచారణ చేయగా.. అతడి సోషల్ మీడియాలో, వార్తాపత్రికల విచారణ చేయగా నిజమని తేలింది. దాంతో సదరు అధ్యాపకుడిపై తెలంగాణా సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం సస్పెన్షన్ వేటు విధించినట్టు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులందరూ ఎన్నికల నియమాలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.

## ఎస్సీ విద్యార్థులకు గ్రూప్స్ పరీక్షల ఉచిత శిక్షణ



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రూప్ -1, 2, 3, 4 పరీక్షలకు సంబంధించి సంగారెడ్డిలోని బాలుర వసతి గృహంలో మూడు నెలల ఫౌండేషన్ కోర్స్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ విద్యార్థులు నేరుగా స్టడీ సెంటర్ వచ్చి అడ్మిషన్ పొందాలన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతి కల్పించి, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వడం అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్మిషన్ పొందాలన్నారు. మరిని వివరాలకు 9440478004, 9393941575 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.



## మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని గుండ్లమాచనూర్ గ్రామ శివారులో గల కొవాలెంట్ పరిశ్రమలో గత మార్చి 6న రియాక్టర్ వద్ద మంటలు చెలరేగి హత్నూర గ్రామానికి చెందిన కెమిస్ట్రీ ఉద్యోగి వినోద్ కుమార్ మృతి చెందాడు. అయితే నష్టపరిహారంగా మృతుని భార్య వీరమణి, కుటుంబ సభ్యులకు రూ.41లక్షల చెక్కును పరిశ్రమ యాజమాన్యం సోమవారం అందజేసింది. చెక్కు రావడానికి సహకరించిన నాయకులకు, గ్రామ స్తులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. యాజ మాన్యం వెంట హత్నూర పండుగ రవికుమార్, బీఆర్ఎస్టయూ జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, నాగేష్ యాదగిరి, తదితరులు ఉన్నారు.





## లిటిల్ స్టార్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలోని లిటిల్ స్టార్ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేనప్పటికీ.. ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని వెంటనే ఆ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ విష్ణుసాగర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ మహేష్ మాట్లాడుతూ.. ఫిజులు చెల్లించలేదని విద్యార్థులను ఎండలో నిలబెట్టినట్టు వారి తల్లిదండ్రులు తమదృష్టి తెచ్చారన్నారు. దాంతో పాఠశాలను సందర్శించగా.. కనీస వసుతులు లేవన్నారు. వేలకు వేలు ఫిజులు వసూలు చేస్తున్నప్పటికీ.. ఎక్కువ బస్సులు పెట్టకుండా పరిమితికి మించి బస్సులో విద్యార్థులను తరలిస్తున్నారన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాల నడిపిస్తున్నారన్నారు. కనీస మౌలిక వసతులు, ఆటస్థలం, నీటివసతి లేకుండా కమర్షియల్ బిల్డింగ్‌లో పాఠశాలను కొనసాగిస్తున్నారన్నారు. పై అంతస్తులో పాఠశాల ఉండగా.. కింద కిరాణా దుకాణం, హాస్పిటల్, ఫెర్టిలైజర్ దుకాణాల వల్ల ఎప్పుడూ జనాలతో రద్దీగా ఉంటున్నదన్నారు. ఈ ఈవిషయాన్ని ఫోన్ ద్వారా ఎంఈఓ శంకర్ దృష్టికి తీసుకుపోగా.. అయన పొంతన లేని సమాదానం చెప్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాఠశాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫ్ఐ నాయకులు అబ్రహం, అనిల్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో దారుణ హత్య



నవతెలంగాణ-కంది

ఓ గుర్తు తెలియని వ్యక్తిని దుండగులు రాయితో తలపై బాది హతమార్చిన ఘటన సంగారెడ్డి రూరల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో జరిగింది. రూరల్ సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలో గల ఏ వన్ చికెన్ సెంటర్ పక్కన ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా.. సుమారు 55 నుంచి 60 ఏండ్ల వయస్సున్న ఆ వ్యక్తి తలపై రాయితో బాది హతమార్చినట్టు ఉన్నదన్నారు. మృతుడు సిమెంట్ రంగు పాయింట్, ముదురు ఎరుపు రంగు ఫుల్‌హ్యాండ్ షర్టు, లోపల నలుపు-తెలుపు అడ్డం గీతలతో హాఫ్ స్వెటర్, మొలదారం కలిగి ఉన్నాడని సీఐ చెప్పారు. ఎవరైనా గుర్తు పడితే డీఎస్పీ సంగారెడ్డి 8712656706కి గానీ, సంగారెడ్డి రూరల్ సీఐకి 8712656719 గానీ, సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకి 8712656746గానీ సమాచారం ఇవ్వాలన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

- చెత్తను కాలిస్తే కఠిన చర్యలు
- కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరికలు

కోహిర్ మండలంలో పర్యటన

- పారిశుధ్య పనుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

నవతెలంగాణ-కోహిర్





జిల్లాలో వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరిం చారు. కోహిర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆమె క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. కోహిర్ మండల కేంద్రంతో పాటు నాగిరెడ్డిపల్లి, దిగ్వల్ గ్రామాల్లో పర్యటించారు. కోహిర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో పారిశుద్ధ పనుల్లో అలసత్వంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రతిరోజూ శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని.. తడిపొడి చెత్త వేరు చేయాలన్నారు. చెత్తను డంపు యార్డ్‌కు తరలించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. అలా చేయకుండా చెత్తను కాలుస్తుండడంపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్చిన వారిని గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, వారికి అపరాధ రుసుం విధించాలని స్థానిక ఎంపీడీఓను ఆదేశించారు. మండలంలోని మిషన్ భగీరథ పైపులు రిపేర్ ఉంటే వెంటనే చేయించాలన్నారు. కమ్యూనిటీ సోప్‌పెట్ ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా పూర్తిస్థాయిలో తాగునీరు అన్ని గ్రామాలలో అందించాలని అధికారులను ఆదేశించారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో మూడు 3 త్రీఫేస్ మోటర్లు, 9 సింగిల్ ఫేస్ మోటర్లతో గ్రామానికి నీటి ఎద్దడి లేకుండా పంపిణీ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గ్రామంలో 200 మీటర్ల పొడవు వున్న డ్రయినేజీ పనులను ఉపాధి హామీ ద్వారా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల్లో అమ్మఒడి, ఆదర్శ పాఠశాల కమిటీల గురించి, స్కూల్ యూనిఫామ్ కొలతల గురించి మన ఊరు-మనబడిలో పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు స్కూల్ యూనిఫామ్ కోసం కొలతలు తీసుకోవాలన్నారు. స్కూల్ యూనిఫార్మ్‌ను కుట్టడానికి మహిళా సంఘాలకు అందించాలన్నారు. ఏడో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఫైనల్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారని అడిగారు. బాగా చదువుకోవాలని, మంచి మార్కులు సాధించాలన్నారు. ఇంటి వద్దనే ఉండాలని.. చెరువులు కుంటల వద్దకు పోయి ఆడొద్దని సూచించారు.

**దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..**

అనంతరం దిద్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్ రిజిస్టర్ పరిశీలించారు. కాగా ప్రతిరోజు 100 ఔట్ పేషెంట్లు రిజిస్టర్ అవుతున్నారని డాక్టర్లు తెలిపారు. నార్మల్ డెలివరీల వివరాలు, ఓఆర్ఎస్ స్టాకు వివరాలు వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఆశావర్కర్లతో ఇంటింటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ రాజు, మండల ప్రత్యేక అధికారి జంగారెడ్డి తహసీల్దార్ బాల శంకర్, ఎంపీడీవో భారతి, మిషన్ భగీరథ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కల్హేర్

బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పీఏ జన్మదిన వేడుకలను వెంకటాద్రి ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరై సంతోష్ కుమార్‌తో కేక్ కటింగ్ చేయించారు. అయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా వారికి సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఎంపీపీ జంగం శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య సాగర్, సోషల్ మీడియా అధ్యక్షుడు ప్రశాంత్ సాగర్, ఉపాధ్యక్షుడు నాందేవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుడి అంతక్రియలో ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మల్గి గ్రామ బీఆర్ఎస్ నాయకులు శరణప్ప మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సోమవారం మల్గి గ్రామంలో మృతుని ఇంటికి వెళ్లి.. మృతదేహానికి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట గ్రామ మాజీ సర్పంచ్ మారుతి యాదవ్ తదితరులు ఉన్నారు.

# చిరుధాన్యాల ద్వారా స్థిరమైన పోషణ, ఆరోగ్యం

గీతం కార్యశాలలో వక్తలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



చిరుధాన్యాలు (మిల్లెట్లు), నిర్లక్ష్యానికి గురై ఇప్పటివరకు ఉపయోగించని ఇతర జాతుల వినియోగం ద్వారా స్థిరమైన పోషణ, ఆరోగ్యాన్ని ప్రోత్సహించవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'వ్యవసాయ-ఆహార పర్యావరణ వ్యవస్థలో చిరుధాన్యాలు, తినదగిన అడవి జాతులను ప్రధాన స్రవంతిలోకి తేవడం' అనే అంశంపై సోమవారం కార్యశాల నిర్వహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ హెల్త్ అండ్ ఇన్నోవేషన్ (సీహెచ్ఎడబ్ల్యూఐ), బ్రిటన్ లోని, కోవెంట్రీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ అగ్రోకాలజీ, వాటర్ అండ్ రెసిలెన్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ కార్యశాలలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. బాధ్యతాయుతమైన, స్థిరమైన ఆహార భద్రత, పోషకాహారంలో ఆవిష్కరణ కోసం ప్రతిపాదనలను చర్చించి అభివృద్ధి చేయడం, ముఖ్యంగా చిరుధాన్యాలు, ఇతర వినియోగించని ఆహారాలపై వారు ప్రత్యేకంగా దృష్టి సారించారు. వాటి వినియోగానికి సంబంధించిన సవాళ్లన్ని చర్చించారు. తొలుత, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.ఉమాదేవి, క్యాంపస్ లైఫ్ డీన్ ప్రొఫెసర్ బాల్ కుమార్: గురునాథ్ మూర్తి గీతమ్‌లోని సెంటర్ ఫర్ హెల్త్ అండ్ ఇన్నోవేషన్ గురించి ఇతర వక్తలకు పరిచయం చేసి, దాని భవిష్య ప్రణాళికలను వివరించారు. కోవెంట్రీ వర్సిటీకి చెందిన డాక్టర్ లోపాముద్ర సట్నాయక్ సక్సేనా, ప్రొఫెసర్ న్యూ చార్లెస్ వర్తు , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్‌కు చెందిన డాక్టర్ పి.ఎం.మాలతి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆహారం, పోషకాహార విభాగానికి చెందిన ప్రొఫెసర్ టీ.ఎం. హివవతి, ఒడిస్సా మిల్లెట్ మిషన్ కు చెందిన దినేష్ బాలం, వాసన్‌కు చెందిన జయప్రకాష్, రిచ్ నుంచి డాక్టర్ జోనాథన్ ఫిలాయ్, మిల్లెనోవా ఫుడ్స్, వ్యవస్థాపకురాలు సౌమ్య ముందారపు తదితరులు పోషకాహార సమస్యలను పరిష్కరించడానికి తమ పరిశోధన సహకారం అందించడంతో పాటు చిరుధాన్యాల సేద్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యశాలను డాక్టర్ జి.నిహారిక, డాక్టర్ శృతి, శ్వేతవిజయవంతంగా నిర్వహించారు. ఆహారం, సాంకేతికత రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ కట్టుబడి ఉందన్నారు.

## పేదలంటే రెవెన్యూ అధికారులకు చిన్నచూపా?

- నిలువ నీడకోసం గుడిసె చేసుకుంటే కూలుస్తారా..
- పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలివ్వాలి
- సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని ఎర్రకుంటలో గల ఖాళీ స్థలంలో నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు అక్రమంగా వచ్చి దొంగ దారిన పేదల గుడిసెలు కూల్చేశారని.. పేదలంటే వారికి అంతా చిన్నచూపు ఎందుకని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి ప్రశ్నించారు. వెటనే సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు గుడిసెలు కూల్చేసిన స్థలాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ నివసిస్తూ.. ఇండ్లు లేని నిరుపేదలు నిలువ నీడ కోసం గుడిసె వేసుకున్నారన్నారు. వాటిని రెవెన్యూ అధికారులు అక్రమంగా కూల్చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. అనేక మంది ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్కడే ఇల్లు నిర్మిస్తే వాటిని ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. పెద్ద పెద్ద నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే వాళ్ల పైన చర్యలు ఎందుకు తీసుకోరని.. కానీ పేదలు గుడిసె వేసుకుంటే మాత్రం రాత్రికి రాత్రి కూల్చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. పేదల గుడిసెలు కూల్చేసిన రెవెన్యూ అధికారుల పైన ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే స్పంది ంచి పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాటాల నాయకులు సాయిలు, మనీ, మంజుల, పద్మమ్మ, చంద్రయ్య సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సోదర భావంతో కూడిన ఆత్మీయతకు ఇఫ్తార్ విందు ప్రతీక అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఖాజీపల్లికి చెందిన మాజీ కో-ఆప్షన్ సభ్యుడు వాహబ్ మరియు రాహుఫ్ ఆధ్వర్యంలో జామియా మసీద్‌లో ఏర్పాటుచేసిన విందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లా డుతూ... మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ దీక్షలు విరమించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ రవీందర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, జానాబాయి, బొల్లారం మున్సిపల్ నాయ కులు పి.జైపాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ అశోక్, పి.లక్ష్మారెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, పాండు, శ్రీను, బషీర్, ఇమ్రాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సెలవులివ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లవల్లి రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యార్థులకు సెలవులు ఇవ్వని రుద్రారం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లవల్లి రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. మండలంలోని రుద్రారం పాత గీతం యూనివర్సిటీ ఆవరణలో కొనసాగుతున్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు సెలవులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి బైటాయించారు కళాశాల యజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమేష్, అనిల్‌లు మాట్లాడుతూ.. రుద్రారం గ్రామంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు పరీక్షలు రాసి ఇంటికి వెళ్లగా.. సెకండ్ ఇయర్ ప్రారంభం అవుతున్నదని తిరిగి కళాశాలకు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం ఫోన్‌లు చేసిందన్నారు. అకాడమిక్ జరగాల్సిన తరగతులు సెకండ్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించడంతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతారన్నారు. ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్స్ రాసిన తర్వాత వారికి సెలవులు ఇవ్వకుండా సెకండ్ ఇయర్ సిలబస్ ప్రారంభించడం.. సెకండ్ ఇయర్‌లో చెల్లించే ఫీజులో 50శాతం ఇప్పుడే కట్టించుకోవడం జరుగుతున్నదని ఆరోపించారు. ఫీజుల పేరుతో సెలవులు ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు రద్దుచేసి విద్యార్థులకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్తే.. వస్తున్న అని చెప్పడం, మళ్లీ తర్వాత ఫోన్ చేస్తే మీరైతే మాట్లాడండి నేను వస్తాను అని చెప్పారన్నారు. ఇదంతా చూస్తుంటే ఇదంతా ఇంటర్మీడియట్ జిల్లా అధికారులకనుసన్నలోనే ఇది జరుగుతున్నట్లు అర్థమవుతున్నదన్నారు. గతంలో కూడా కొన్ని కళాశాలల మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. ఇలాంటి అధికారుల పనితీరుపై కలెక్టర్ పర్యవేక్షణ చేయాలన్నారు. ఇప్పటికైనా కళాశాల విద్యార్థులకు సెలవులు ఇవ్వాలని.. లేని యెడల ఉద్యమాలు ఉదృతం చేస్తామని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య ఏజీఎం విద్యార్థి సంఘం నాయకుల వద్దకు వచ్చి రెండ్రోజుల గడువు ఇవ్వాలని, తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విద్యార్థులను తీసుకెళ్లమని చెప్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రవి కిరణ్ గౌడ్, తుక్కారాం సాయి, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు వినతి

నవతెలంగాణ-జోగిపేట

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్ మోహన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని అందోల్ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం రాత్రి అందోల్ మండల పరిధిలోని సంగుపేట లక్ష్మీ నరసింహ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అందోల్ జోగిపేట ముఖ్యకార్యకర్తల సమావేశంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో, తరువాత పార్టీ పట్ల జగన్ మోహన్ రెడ్డి దూరంగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికారని ఆరోపిం చారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మరికొంతమందిని కూడా సస్పెండ్ చేయాలని ఏకగ్రీవ ంగా తీర్మానం చేసి చంటి క్రాంతికిరణ్‌కు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ గౌడ్, నాగరత్నం గౌడ్, వినోద్ రెడ్డి, పోచయ్య, గోపాల్, సతీష్,శ్రీనివాస్, బాలరాజ్ ఉన్నారు.

## సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహించడంపై ఆందోళన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

వేసవిలో సెలవులు ఇవ్వకుండా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని ఐడిఏ బొల్లారంలోని నారాయణ బాలికల క్యాంపస్‌లో ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో కళాశాల డీన్ ఏబీవీపీ కార్యకర్తపై చేయిచేసుకున్నదని ఆరోపిస్తూ.. పూల కుండీలు, కార్యాలయ అద్దాలను ధ్వంసం చేశారు. దాంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.



**IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SANGAREDDY**
**E.P. No. 51 OF 2023**

Between:

Sri. D. Sridhar, .....DHR
AND
Ch. Venkat Reddy, ....JDR

NOTICE

To,
CH. Venkat Reddy, S/o. Late. Linga Reddy,R/o. H.No.25-36/4/4 H, Mallikarjuna Nagar,Rcpuram Mandal, Sangareddy Dist.,T.S.,
......JDr

Whereas the DHRfiledsuit for specific performance on agreement of sale against you. TheHon'ble court was pleased to decree the suit. There after the DHR filed EP before the Hon'ble court.The Hon'ble court was pleased to publish the draft sale deed, as per the orders of the Hon'ble court the decree holder sending the sale deed to you

**SALE DEED**

Ch. Venkat Reddy S/o. Late. Linga Reddy Aged 40 years, R/o. H.No.25-36/4/4H, Mallikarjuna Nagar, Rcpurm (M), Sangareddy Dist, T.S.,

**IN FAVOUR OF**

D. Sridhar S/o. D. Ramulu Aged 40 years Occ: Business, R/o. H.No.4-1-265, New Gunj, Vikarabad, R.R. District, T.S.,

Whereas the vendor is the absolute owner and possessor of plot bearing No.227 Extent 200 Sq Yards in Sy Nos.107 & 108, situated at Ameenpur(V), Patancheru (M), SRD(D), herein after referred as to the schedule property.

Whereas the Vendor entered into the Agreement of sale with the Vendee on 25-04-2013, for a total sale consideration amount of Rs.12,00,000/- (Rupees Twelve Lakhs Only). Whereas the Vendee paid an amount of Rs.11,50,000/-. The remaining balance of consideration amount of Rs.50,000/-.

Whereas the Vendor avoided to execute sale deed by receiving the balance sale consideration amount of Rs.50,000/- upon that the Vendee filed suit O.S.No.133 of 2014, on the file of Prl. District Judge at Sangareddy and the said suit was decreed.

Whereas the Vendee have already paid part of the sale consideration amount and remaining amount is deposited before this Hon'ble Court in pursuance of the decree that the Vendee paid total sale consideration amount as per the agreement dated 25-04-2013.

Whereas the Vendor hereby transfer absolute title to the schedule property in favour of the vendee with all appurtenant and easement rights.

**SCHEDULE PROPERTY**

That the plot bearing No.227 Extent 200 Sq Yards in Sy Nos.107 & 108, situated at Ameenpur(V)&(M), Sangareddy District, bounded by: North: Plot No.209 ,South: 40' Wide Road, East: Plot No.226 ,West: 50' Wide Road.

If you are fail to appear on 18-04-2024 at 10.30AM before the Hon'blePrl. Dist., Judge court at Sangareddy, the Hon'ble court will decide the matter on merits.

**//BY ORDER OF THE COURT//**

**M. GOVARDHAN,**
Advocate, Sangareddy.

నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 09 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

## మైక్రో ఎటిఎం ద్వారా పాసు బుక్కుల ప్రింటింగ్

**నవ తెలంగాణ-నిజాంపేట**



దేశంలోనే మొదటిసారిగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా మైక్రో ఏటీఎం ద్వారా పాస్‌బుక్కులను ప్రింటింగ్ చేపట్టారు. సిద్దిపేట రీజియన్ నిజాంపేట్ బ్రాంచ్ నస్కల్ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర అవదుత మురళి వద్ద ఎపిజీవీబీ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మురళి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలోనే బ్యాంకు సేవలు లభిస్తాయన్నారు అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్స్ సేవలు బ్యాంకు బ్యాంకు మిత్ర వద్ద అందించబడతాయన్నారు అలాగే పాస్ బుక్ ప్రింట్ తీసుకోవచ్చున్నారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం మురళీకృష్ణ ఐరిక్స్ ఛానల్ మేనేజర్ డి వెంకటేష్, బ్యాంకు మిత్ర కీసరి రవి, తుమ్మల రమేష్, నిజాంపేట బ్యాంక్ మిత్ర బృందం, గ్రామ ప్రజలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ



**నవతెలంగాణ-చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది పండుగ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉగాది పండుగ సందర్భంగా షడ్రుచులతో చేసిన పచ్చడిని సేవించారు. గ్రామాలలో సాయంకాల వేళ ఉగాది పండుగ రోజు పురోహితుడు పంచాంగం చూసి, పాడిపంట, కాలం, సకల అంశాల గురించి ఎలా తెలియజేస్తారో, అదేవిధంగా పాఠశాలలో విద్యార్థి పురోహితుడై తెలుగు నామ సంవత్సరం గురించి చక్కగా వివరించాడు, పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరం మొదటి రోజైన ఉగాది పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్,కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్‌లో జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

**తక్కువ పోలింగ్ నమోదైన కేంద్రాలను గుర్తించాలి**
**కళాజాత ద్వారా గడప గడపకు అవగాహన కల్పించాలి**
**స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు అవగాహన**
**చైతన్య రథాన్ని జండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్**



**నవతెలంగాణ-మెదక్**

శత శాతం ఓటింగ్ లక్ష్యంగా ముందుకెళ్లాలని, రాష్ట్రంలో మెదక్ జిల్లా పోలింగ్ నమోదులో మొదటి స్థానంలో ఉండాలని మెదక్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల్లో భాగంగా కలెక్టరేట్‌లో ఓటరు చైతన్య రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవరంలో ఓటరు చైతన్య రథం100 శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజలు ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య రథం జిల్లాలోని కూడళ్లు, మార్కెట్స్, బస్ స్టాండ్‌లు, జాతరలు, షాపింగ్ మాల్స్, కాలనీలో తండాల్లో ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ సంస్కృతిక శాఖ కళాకారులు ఆటపాటలతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డిడబ్ల్యూఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ హర్దీప్ సింగ్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మొర్రి పండ్ల కోసం వెళ్లి

**విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి**
**నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్**



అడవిలో మొర్రి పండ్ల కోసం వెళ్లి చెట్టు ఎక్కగానే మీద కరెంట్ మెయిన్ వైర్ గాలికి తాకడంతో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన బాజా కిషోర్ (20) మృతి చెందాడు. ఈ సంఘటన శాలిపేట శివారు అటవీ ప్రాంతంలో మొర్రి పండ్లు తెంపుతుండగా గాలి వీచడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ పెద్ద లైన్ చెట్టుకు తగిలి కింద పడిపోయాడు. వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని కుటుంబానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆర్థిక సహాయం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కిషోర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు సమాచారం ఇవ్వగా తక్షణమే మృతుని కుటుంబానికి రూ.5000లు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాం గౌడ్, చిట్యాల శ్రీనివాస్, మేకల రవి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక నింపుతున్న ట్రాక్టర్లు సీజ్

**ఎస్సై నవత గౌడ్**
**నవతెలంగాణ-వెల్దుర్తి**



మండల పరిధి నెల్లూరు గ్రామ పరిసరాల్లో హల్దీ వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అదే గ్రామానికి చెందిన రెండు టాక్టర్లు అక్రమంగా ఇసుకను నింపుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు వెల్దుర్తి ఎస్సై నవత గౌడ్ తెలిపారు. మైనింగ్‌కు సంబంధించిన ఇసుక మట్టి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

**ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డి**
**నవ తెలంగాణ-హవేలి ఘనపూర్**



మెదక్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఎంపీపీ శేరి నారాయణ రెడ్డిలు సోమవారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఎమ్మెల్సీ, ఎంపీపీలు ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్సీ శేరి అభిలాషించారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను సంతోషంగా చేసుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎంపీపీ శేరి నారాయణ రెడ్డిలు కోరారు.

## శ్రీ కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు ఇఫ్తార్ విందు

**నవతెలంగాణ-చేగుంట**



చేగుంట పట్టణ కేంద్రం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సోమవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ మాట్లాడుతూ మా పాఠశాలలో కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్య పరిష్కారం కోసమే కృషి

**- కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం**



**నవతెలంగాణ-తొగుట :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు డు శ్రీశైలం అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 14 రంగాల కార్మికులంతా ఏకమై తనను రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం చాలా సంతోషకరమని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నా రు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో కార్మికుల జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఏవి కార్మికులను పట్టించుకోలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సమ స్యలు గుర్తించకపోవడం వల్లే సంఘం తనను పార్ల మెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా పోటీచేసేందు కు 14 సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని అన్నారు. గెలుపుతో సంబంధం లేకుండా భవన నిర్మాణ రంగ కార్మికుల ఓటు శాతాన్ని పరి గణలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కోశాధికారి అనిమెల్ల బుచ్చిరాజు, మండల అధ్యక్షుడు స్వామి, మండల కోశాధికారి కాసర్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శి చందు, మస్తాన్, కష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీ

- మతోన్మాద బీజేపీ అసత్య ప్రచారాలను ప్రజలకు వివరిస్తాం
- సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ఏ మల్లేశం, ఖాలేక్

**నవతెలంగాణ నర్సాపూర్**

బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్‌లు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో వామపక్షాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో లేనిపోని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. వారి అసత్యపు ప్రచారాలను వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అకారణంగా ఈడి పేరిట దాడులు చేయిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద శక్తులకు ఓట్లు వేయకుండా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు ఓట్లువేసి గెలిపించాలన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తూ, దేశ సంపద పూర్తిగా కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. మూఢ విశ్వాసాలు, అప్రజాస్వామికంగా పరిపాలన చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే నల్లధనం బయటకు తీసి ప్రజలకు పంచుతామని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు పరచలేదన్నారు. దేశంలో రాజకీయ అవసరాలకోసం మత కల్లోలాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ది పొందుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారత దేశంలో మతోన్మాద శక్తులను ఓడించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. దేశం కోసం ప్రజలకోసం నిరంతరం పనిచేస్తున్న లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు రాజగౌడ్, మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు, మల్లేశం, నందం, స్వామి, నాగమణి, కిషన్ పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- రానున్న రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హెూలికేరి




**నవతెలంగాణ-మెదక్**

తాగునీటి సమస్యను ఎదుర్కొవడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హెూలికేరి ఆదేశిం చారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, ఇంట్రా, విద్యుత్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఎంపీఓలతో త్రాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి భారతీ హెూలికేరి మాట్లాడుతూ వేసవి పూర్తయ్యే వరకు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అధికారులను జిల్లాలకు నియమించిందంటే, త్రాగునీటికి ఎంత ప్రాధాన్యతనిస్తుందో గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా యంత్రాంగం పకడ్బందీ కార్యా చరణతో ముందుకెళ్తుందని, సమస్యలు ఉన్న చోట జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారన్నారు. రానున్న రెండు నెలలు అత్యంత కీలకమని, నిరంతర పర్యవేక్షణతో మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా స్థాయి అధికారి నుంచి గ్రామ స్థాయి సిబ్బంది వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకుని తాగునీటి సమస్యాత్మక ప్రాంతాల పై దృష్టి పెట్టి సమస్యను నివృత్తి చేసే విధంగా పనిచేయాలన్నారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ప్రత్యేక అధికారులతో మమేకమై తాగునీటి సమస్య ఎక్కడైనా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలపై ఎప్పటి కప్పుడు ప్రజలకు వివరించాలని చెప్పారు. తాగునీటిపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్‌కి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలన్నారు. నీటి సమస్య ఉన్న చోట లోకల్ బోర్వెల్స్ వ్యవసాయ ఆధారిత బోర్వెల్స్ ద్వారా సమస్యను నివృత్తి చేసుకోవాలన్నారు. తాగునీటి ఇబ్బందులు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందుతుందని ఇబ్బందులు ఉన్న దగ్గర లోకల్ బోర్వెల్స్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోర్లు, చేతి పంపులు, అవసరమైన చోట వ్యవసాయ బావుల ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. త్రాగునీటి సరఫరాను ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నామని అవసం మైన మేర సిబ్బందిని నియమించామని, భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి రోజు నీటి సరఫరాపై ప్రజల స్పందన తెలుసుకోవడం జరుగుతుందని ఎక్కడైనా సమస్య వస్తే కంట్రోల్ రూముకు ఫోన్ చేస్తే తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో, ఎంపిఓ, మిషన్ భగీరథ ఇంజనీర్లు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల నుంచి స్పందన తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా పరిధిలో వివిధ మండలా లు, తాగునీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలపై ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు వివరించారు. జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్, మండలా అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ -కౌడిపల్లి**

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణమే అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తాగునీటి ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ అధికారిని భారతిహెూలికేరి తెలిపారు. కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ పక్కా ప్రణాళికతో తాగునీటి ఇబ్బందులను అధిగమిం చాలని అధికారులకు సూచించారు. జిల్లాకు భగీరథ నీటి సరఫరా జరిగే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ వద్ద ఎస్బిఐ కంపెనీ బ్లాస్ట్ కావడంతో బోరపట్లలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో బోర్లు కాలిపోవడంతో నీటి సమస్య ఇబ్బందిగా మారిం దన్నారు. జిల్లా వ్యాప్తంగా 260 గ్రామ పంచాయతీలలో రిపేర్ చేశామని మరికొన్ని గ్రామపంచాయతీలలో రిపేర్లు ఉన్నాయని వాటిని 15 తారీకు వరకు కంప్లీట్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరా చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రత్యేకంగా తాగునీటిని సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిందన్నారు. అందులో భాగంగానే మహమ్మద్‌నగర్ గ్రామానికి వచ్చామన్నారు. ఇక్కడ చిన్న చిన్న సమస్యలు మాత్రమే ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరాతో పాటు సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు మంచినీరు సరఫరా అందిస్తేనే బాగుంటుందని అధికారులకు సూచించారు. ఎక్కువ సమస్యాత్మకంగా ఉన్న ప్రదేశంలో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీటిని వేసవికాలంలో సరఫరా చేయాలన్నారు. మహమ్మద్ నగర్ గ్రామంలో 20 రోజుల నుంచి మంచినీరు రావడం లేదని భారతి హెూలికేరి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. ఇదేంటని సంబంధిత సర్పంచ్, కార్యదర్శిని ప్రశ్నిస్తే గ్రామస్తులు కొంతమంది నల్లాలకు సింగిల్ ఫేస్ మోటర్లు బిగిస్తున్నారని పలుమార్లు సింగిల్ ఫేస్ మోటార్లు తీసుకువచ్చి గ్రామపంచాయతీలో వేశామని తెలపడంతో ఎవరైనా నల్లాలకు సింగిల్ ఫేస్ మోటార్లు బిగిస్తే మోటార్లు సీజ్ చేసి వారిపై ఫైన్ విధించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు సహకరించి బాధ్యతగా తీసుకుంటేనే అందరికీ న్యాయం జరుగుతుందని గ్రామ సభల ద్వారా సమస్యలు తీర్చుకోవాలని గ్రామ సభలో తీర్మానం చేసి సమస్యలు పరిష్కరించుకుంటే గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. గతంలో మెదక్ జిల్లా కలెక్టక:గా పనిచేసిన భారతి హెూళికేరికి కన్నారం గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు, యువకులు అభినందనలు తెలియజేశారు. మీ మేలుతోనె కన్నారం గ్రామం చక్కబడిందని ఆమెను కలిసి మహిళలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమె వెంట మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, ఇంట్రా ఈఈ సంపత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ రఘువీర్, డిఈ కిషన్, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

# కాంగ్రెస్ బీజేపీలను చిత్తుగా ఓడించాలి

- కాంగ్రెస్ పార్టీపై చీటింగ్ కేసు నమోదు చేయాలి
- మాజీ మంత్రి హరీష్ రావు

**నవ తెలంగాణ-నర్సాపూర్**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్ని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలుపరచకుండా ప్రజలను మోసం చేసిందన్నారు .ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై చీటింగ్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .నర్సాపూర్ నియోజకవర్గం అంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అపార ప్రేమ అని అందువల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా నర్సాపూర్‌కు బస్ డిపో ఏర్పాటుతోపాటు మంజీరా నదిపై చెక్ డ్యాములు మంజూరు చేశారని గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి అత్యధిక మెజార్టీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, లేబర్ వెల్ఫేర్ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, జెడ్పీటీసీలు పబ్బ మహేష్ గుప్తా, బబ్యా నాయక్ ఆయా మండలాల ఎంపీపీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- డ్రగ్స్‌ను రూపుమాపడంలో సహకరించాలి
- మల్టీ జోన్ ఐజిపి ఎ.వి రంగనాథ్

**నవతెలంగాణ-మెదక్**

గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతే ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్-ఎ ఐజీపి, ఐపిఎస్ ఎ.వి రంగనాథ్ పేర్కొన్నారు. సోమవారం మల్టీ జోన్ జిల్లాల ఎస్పిలు సిపిలు పోలీస్ అధికారులతో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, వాటి నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పి బాలస్వామి, జిల్లా పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ ఐజిపి ఎ.వి రంగనాథ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి యువతను మత్తు నుంచి దూరం చేయాలనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గంజాయి ప్రదేశాలను, గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి వారి ద్వారా గంజాయి ఎక్కడ నుంచి సప్లై చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించాలన్నారు. జిల్లాల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించాలన్నారు. అభివృద్ధికి అవరోధంగా గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు లేకుండా చేయాల్సిన బాధ్యత



ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మూలించాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి ప్రజలతో సంబంధాలు ఏర్పరుచుకుని గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా, విక్రయించకుండా నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ విషయం గురించి ప్రజల్లో మెరుగైన చైతన్యం కొరకు పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లాడ్జీలు, బస్టాండ్లు, కాలేజీలు, లేబర్ అడ్డాలు తదితర ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వ్యక్తి మాదకద్రవ్యాలకు సంబందించి ఎటువంటి సమాచారం ఉన్న తమ వంతు బాధ్యతగా పోలీసులకి తెలియజేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి, గుట్కా రవాణాకు పాల్పడిన వ్యక్తుల సమాచారంతో పాటు గంజాయి సాగు చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, వారి ప్రస్తుత స్థితిగతుల పై ఆరాతీయాలన్నారు. ఇందుకోసం పటిష్టమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు తీసుకోవాలని సూచించారు. గంజాయి నియంత్రణలో ప్రతిభ కనబరిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో రివార్డు, మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. గంజాయి నియంత్రణ తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా నియంత్రించే మార్గాలపై అధికారులు సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. గంజాయి కట్టడికి పోలీస్ అధికారులు నైపుణ్యంతో కూడిన యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలేజీలపై దృష్టి సారించాలని, గంజాయి అమ్మకాలు, వినియోగం వలన జరిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, గంజాయి రవాణా, సాగుకు పాల్పడే వారి మూలాలను గుర్తించి వారిని పట్టుకోవాలని, నిందితులపై పీడీయాక్ట్ నమోదు చేయడంతో పాటు నేరాలు కోర్టులో రుజువయ్యే విధంగా నైపుణ్యంతో కూడిన దర్యాప్తుతో తగిన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే మెదక్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎఎస్పీ ఎస్.మహేందర్, తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, మెదక్ డిఎస్పి రాజేశ్వర్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ఏర్పాట్లు చేయాలి

**మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి**
**నవ తెలంగాణ - సిద్దిపేట**



రంజాన్ పండుగ సందర్భంగా గద్ద బొమ్మ వద్ద గల ఇక్బాల్ మినార్ వద్ద ఏర్పాట్లు చేయాలని అధికారులకు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సూచించారు. సోమవారం నమాజు చేసే ప్రాంతం, ఇతర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. రంజాన్ పండుగ రోజు ఏర్పాటు చేయు సదుపాయాలను, తగు సూచనలను సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, ఏ ఈ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ బహిరంగ సభకు తరలిన నాయకులు

**నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్**



జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగం రక్షణ యాత్ర హైదరాబాద్ లో జరిగే ముగింపు బహిరంగ సభకు సోమవారం హుస్నాబాద్ నుండి మాల మహానాడు నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు ,యాస శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగారు బస్టాండ్ పనులు పూర్తి అయ్యేలాచూడండి

- నిలిచిపోయిన బస్టాండ్లు. నిర్మాణ పనులు.
- రూ 2.56 కోట్ల నిధులతో గజ్వేల్ బస్ వే
- రూ 3.81 కోట్ల నిధుల ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణం

**నవ తెలంగాణ- గజ్వేల్**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో నిధుల కోరత మూలంగా రెండు నూతన బస్టాండ్లు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులు బస్టాండ్ల నిర్మాణంకు రావాల్సిన బిల్లులు రాకపోవడం వల్ల సంబంధిత కాంట్రాక్టర్ పనులు ముందుకు తీసుకెళ్లడం లేదు. దీనిపై మంత్రి దృష్టి పెట్టి నిర్మాణ పనులు జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పనులు చకచకా జరిపి స్లాబులు పూర్తి చేశారు. మిగతా పనులు పెండింగ్లో పడ్డాయి. వర్షాకాలం లోపు పనులు పూర్తి అవుతాయని స్థానిక ప్రజలు భావించినప్పటికీ నిధుల కోరత మూలంగా పనులు నిలిచిపోయాయి. సంబంధిత శాఖ ఆర్టీసీ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని పనులు కొనసాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో రెండు నూతన బస్టాండ్ల నిర్మాణం పనులు నెల రోజులుగా నిలిచిపోయాయి. నిధుల కోరతతో బస్టాండ్ పనులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు నానుతున్నారు. ఇటీవల వర్షాలు మోతాదులో కురుస్తున్నాయి. దీని మూలంగా ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. గత ప్రభుత్వం ఈ రెండు బస్టాండ్ల నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేసి అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడంతో కొంతకాలం పనులు నెమ్మదిగా జరిగినా ప్రస్తుతం పనులు స్లాబ్ లెవల్లో పనులు నిలిచిపోయాయి. గజ్వేల్ పట్టణంలో 2014 ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 12 ప్లాట్ఫారాలతో నూతన బస్టాండ్ నిర్మించే ప్రారంభ దశలో ఎన్నికలు వచ్చాయి. దీంతో ప్రారంభం నిలిచిపోయింది. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. గజ్వేల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సీఎం కేసీఆర్ నడుం బిగించారు. అప్పట్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన బస్టాండు, దాని పక్కనే ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహాలను తొలగించి చిరు వ్యాపారులకు వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆరున్నర ఎకరాల్లో నిర్మించారు. అప్పటి ప్రభుత్వం గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మాణం రూ 5 కోట్ల నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా గత అక్టోబర్





నెలలో బస్టాండ్ ప్రారంభించారు. ఇది ప్రయాణికులకు అనుకూలంగా లేదని రాత్రి వేళలో వస్తే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. రేకుల షెడ్డు వద్ద గజ్వేల్ పట్టణంలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావించింది. అక్టోబర్ నెలలో ఈ బస్టాండ్ పనులకు రూ 2.56 కోట్ల నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. దీంతో నిర్మాణ పనులు స్లాబ్ లెవల్లో చేసి వదిలేశారు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ వాపోతున్నారు.

గజ్వేల్ బస్టాండ్కు రోజుకు 25 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇందులో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉంటుంది. రాత్రి వేళలో పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బస్టాండ్కు వెళ్లాలంటే సాధ్యం కాదని స్థానికులు నిరసనలు తెలపడంతో గజ్వేల్లో బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టారు. రెండు నెలలపాటు జోరుగా జరిగిన పనులు ఒక్కసారిగా నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.

గజ్వేల్ తాలూకా పరిధిలోని ఎనిమిది మండలాలు, సంగారెడ్డి, రామాయంపేట్, మెదక్, తూప్రాన్, తొగుట దుబ్బాక, కామారెడ్డి, సిద్దిపేట తదితర మండలాల నుంచి వందలాది ప్రయాణికులు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణిస్తున్న నేపథ్యంలో సరైన బస్టాండ్ అవసరమని స్థానిక ప్రజలు భావించారు. ప్రజల అభిప్రాయం మేరకు బస్టాండ్ నిర్మాణ పనులు సంబంధిత శాఖ అధికారులు బస్టాండ్ పనులను పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని తెలిసింది. బిల్లులు పెండింగ్లో ఉండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు అంటున్నారు. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే అవకాశం కూడా కనిపించడం లేదు.

అదేవిధంగా దశాబ్దాల కాలంగా ప్రజ్ఞాపూర్లోనే బస్ డిపో బస్టాండ్ ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో లేదని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజ్ఞాపూర్ పట్టణంలో మరో బస్టాండ్ నిర్మించాలని సీపీఐ(ఎం) పార్టీ, ఇతర ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు దశాబ్ద కాలంగా డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ నెలలో నూతన బస్టాండ్ నిర్మాణానికి రూ 3.81 కోట్ల నిధులు కేటాయించి నిర్మాణ పనులు కొనసాగేలా అప్పటి ప్రభుత్వం చోరువ చూపింది. ప్రజ్ఞాపూర్లో బస్టాండు నిర్మాణం వల్ల కరీంనగర్ హైదరాబాద్, గజ్వేల్, సంగారెడ్డి, భువనగిరి, చేర్యాల తదితర ప్రాంతాల నుంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని స్థానికులు అంటున్నారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో బస్టాండ్ నిర్మాణం స్లాబ్ లెవల్లో నిలిచిపోయాయి. బస్టాండ్లో నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందని స్థానిక ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి పెట్టి రెండు బస్టాండ్లో పనులు పూర్తి చేయిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

### ఆరు నెలల సమయం పడుతుందట

**బస్టాండు హమాలి కూలీలు**

ఎండాకాలం ఎట్లా బయటపడతామో భయంగా ఉంది. బస్టాండ్ పనులు కావాలంటే మరో ఆరు నెలలు కావాలట. ఎలక్షన్లు పూర్తి కావాలట.. బస్టాండ్కి వచ్చే పబ్లిక్ ఎట్లా ఉంటారు. స్థానిక ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలకు పనులకు లింకు పెట్టకుండా పనులు పూర్తి చేయాలని స్థానిక ప్రయాణికులు కోరుతున్నారు. గజ్వేల్ బస్టాండ్లో ప్రయాణికులతో మాట్లాడితే పై విధంగా ఆవేదన చెందారు. బస్టాండ్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన హరీశ్ రావు

**నవ తెలంగాణ - సిద్దిపేట**



శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ , తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

## రంజాన్ పండుగ కానుకలు ఎక్కడ?

**కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్**
**నవతెలంగాణ- గజ్వేల్**



గత పది సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వరంలో రంజాన్ కు వారం రోజులు ముందు నుంచే ముస్లిం సోదరులకు బియ్యము, బట్టలు పంపిణీ చేశారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఏడో వార్డు సభ్యులు కూరాకుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లిం సోదరులకు ఇప్పటివరకు ఎలాంటి కానుకలు అందించకపోవడం బాధాకరమన్నారు. పది సంవత్సరాలపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. గత వారం పది రోజులుగా ముస్లిం సోదరులు ఈ విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రంజాన్ పండుగ రెండు మూడు రోజులు ఉండడంతో ఇంకా కానుకలు అందకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి హామీలు గడప దాటలేదు

**గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడేం కృష్ణారెడ్డి**
**నవతెలంగాణ- గజ్వేల్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటల హామీలు గడప దాటలేదని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడేం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ లో ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంద రోజుల్లో పూర్తి హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందని సుమారు నాలుగు నెలలు గడుస్తున్నా పేదలకు పెన్షన్ పెంచలేదని ఆయన అన్నారు. గ్యాస్ కు 500 రూపాయలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేసినప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడం లేదన్నారు. కేవలం పట్టణ ప్రాంతాలకే ఉచిత బస్సు ప్రయాణం పరిమితమైందన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు విద్యుత్తు ఇంకా కొందరికి రావడంలేదని ఆయన చెప్పారు. మహిళలకు రూ 2500 రూపాయలు ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రైతులకు బోనస్ లేదన్నారు. అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు గడప దాటడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాలనలో రైతుల సంక్షేమం కోసం పనిచేశామని ప్రాజెక్టుల నిర్మాణంతో సాగునీరు అందించి ఆత్మహత్యలు లేని తెలంగాణ గా అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. రైతుకు అండగా ఉంటూ రైతు బీమా ఉచిత విద్యుత్తు గిట్టుబాటు ధర కల్పిస్తూ దేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ పాలనలో కరువుతో రైతులు అల్లాడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు .ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆ రైతులను సాగునీరు అందించి ఆదుకోవాలని ఊడేం కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొమురవెల్లి మల్లన్న కరుణించు

- ముగిసిన బ్రహ్మోత్సవాలు
- కొమురవెల్లిలో ఘనంగా అగ్నిగుండాలు
- అగ్నిగుండ ప్రవేశం చేసిన భక్తులు

**నవతెలంగాణ-కొమురవెల్లి**

కొమురవెల్లి మల్లన్న ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం తెల్లవారు జామున తోట బావి ప్రాంగణంలో అగ్నిగుండాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారు అమ్మవార్లను ఊరేగింపుగా మంగళ వాయిద్యాలతో తోట బావి వద్ద ఉన్న కళ్యాణ వేదికకు తెచ్చారు. అల్లంపల్లి కేంపిన మఠాదీశ్వరులు శ్రీ చెన్న బసవ ప్రభు మహాస్వామి, కేదారినాథ్ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శివలింగ స్వామి పర్యవేక్షణలో వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం అర్చకులు గణపతి పూజ, గౌరీ పూజ, అఖండ దీపారాధన, నవగ్రహ, జగద్గురు పంచాచార్య, దిక్పాలక ప్రధాన కలశ స్థాపనారధనలు, శ్రీ భద్రకాళీ, వీరభద్ర, శంకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మరోపక్క ఆదివారం అర్ధరాత్రి ఐదు రకాల కట్టెలను తెచ్చి అగ్నిగుండాలను తయారు చేసి అగ్నితో ప్రజ్వలన చేశారు. అగ్ని







కనికలను నిర్దేశించిన స్థలంలో నలుమూలల పేర్చారు. మల్లన్న చరిత్రను అగ్నిగుండాల విశిష్టతను వీరశైవ ఆగమ శాస్త్ర సలహాదారు మహంతయ్య స్వామి భక్తులకు వివరించారు. మనిషి తనువు మనసు శుద్ధికి అగ్నిగుండాలు పునీతమవుతాయని తెలిపారు. అర్చక స్వాములు అగ్నిగుండాల చుట్టూ ఆయా దేవుళ్లను వేడుకుంటూ దండకాలు వేశారు. అష్టదిక్కుల ఉమ్మడికాయల తో బలిహరణ జరిపారు. ఉదయం 5 గంటల సమయంలో చెన్న బసవ ప్రభు మహాస్వామికి పాదపూజ జరిపారు. వీరభద్ర విజయోత్సవము, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకము, మహా మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల వితరణ జరిపారు. వీరభద్రుడి విజయ ఖడ్గం తెచ్చి ఆవాహనం చేసి అర్చకులు అగ్నిగుండం దాటారు. అనంతరం భక్తులు మల్లన్నను స్మరిస్తూ, శివసత్తులు పూలకాలతో నిప్పు కనికలపై నుంచి దాటి మొక్కులు తీర్చుకున్నారు.

### పలువురికి గాయాలు

అగ్నిగుండాలు దాటుతున్న క్రమంలో మహబూబ్ నగర్కు చెందిన భక్తునికి ఫిట్స్ వచ్చి సొమ్మసిల్లి పడిపోయాడు. ఓ మహిళా



భక్తురాలికి ముఖానికి స్వల్ప గాయమైంది.

### ఫైర్ ఇంజన్ బదులు బకెట్లలో నీళ్లు

అత్యంత పవిత్రమైన అగ్నిగుండాల కార్యక్రమ నిర్వహణకు క్వింటాళ్లకొద్దీ కట్టెలను కాల్చుతారు. భక్తులు అగ్ని కనికలపై నుంచి దాటుతున్న క్రమంలో ప్రమాదానికి గురికాకుండా ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాల్సిన ఆలయ అధికారులు బకెట్లో నీళ్లను అందుబాటులో ఉంచారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 108 సిబ్బంది అందుబాటులో ఉన్నారు., ఫైర్ ఇంజన్ను కూడా అందుబాటులో ఉండాలని పలువురు భక్తులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో బాలాజీ శర్మ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ పర్యవేక్షణలో, చేర్యాల సీఐఎల్ శ్రీను, కొమురవెల్లి ఎస్ ఐ నాగరాజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలి

**ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి**




**నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎండాకాలంలో జిల్లాలో తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి అధికారులను అదేసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో త్రాగునీటి సరఫరాపై ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ గ్రిడ్,మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. మండలాలు మరి మున్సిపాలిటీల వారీగా రివ్యూ చేసి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలతో త్రాగునీరు సరఫరా క్రమ పద్ధతిలో సాగుతుందన్నారు, వర్షాలు ప్రారంభం అయ్యే వరకు కూడా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికి సరఫరా చేసేందుకు అవసరమైన త్రాగనీరు వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. కానీ ఒకవేళ వర్షాలు పడడం లేట్ అయితే అప్పటికి త్రాగునీరు ఇబంది లేకుండా సరఫరా చేసేలా ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని అన్నారు. త్రాగునీటి సరఫరా చేసే చివరి గ్రామం వరకు కూడా ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా అయ్యేందుకు అవసరమైన చోట స్థానిక నీటి వనరులను ఉపయోగించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీర్లు అందరూ సమన్వయంతో పనిచేసి సమస్య తలెత్తే ప్రమాదం ఉంటే ముందుగా గుర్తించి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఈ నెల 15వ తేదీలోగా పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08457 230000 టోల్ ఫ్రీ నెంబర్కు గ్రామం మరియు మున్సిపాలిటీలో నుండి నీటి సమస్యపై ఫిర్యాదు వస్తే స్పందించి వెంటనే పరిష్కరించి త్రాగునీటి ఇబ్బందులు తీర్చాలని అన్నారు. సమస్య తీవ్రత గా ఉన్నప్పుడు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సమస్యలు చెప్పే ప్రజలకుతో మర్యాదగా ప్రవర్తించి సమస్యను పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులంతా అప్రమత్తంగా ఉండి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, 1 హెచ్ పి, 3 హెచ్ పి, 5 హెచ్పి మోటార్లను అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.



## 30 వరకు ఆస్తి పనులు చెల్లించాలి

**నవ తెలంగాణ- గజ్వేల్**



ఈనెల 30 వరకు ఆస్తి పనులు చెల్లించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2024- 25 సంబంధించిన ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను పై ఐదు శాతం డిస్కౌంట్ ఈనెల 30 వరకు పొడిగించినట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు.

## తెలుగు సంవత్సరాది ఉగాది గేయం.

**- బండకాడి అంజయ్య గౌడ్**

**నవతెలంగాణ-తొగుట**

తెలుగుసంవత్సాది క్రోధి
ఉ..
పచ్చనితోరణాలు మనవాకిలు లన్నిట శోభలీనగా
వెచ్చని పిల్లవాయువులు వీయుచునుండగ మత్తకోకిలల్
పొచ్చెములేక కూయుచు ప్ర పూర్ణ యశస్సులనింపగానహెూ
వచ్చెనుగాది పండుగయు వైభవ లక్ష్మియెవెంటరాగనో
చం..
యుగమునకాది పబ్బము మహెూన్నతమైన విశేషవేడ్కగా
ప్రగతికిమూలమై వరలు రమ్య వసంతపు శోభవక్షముల్
చిగురులువేసి పచ్చగను చెన్నలరారగ చల్లగాలి స
న్నగనిల వీయుచుండ మది నందముగూర్పు నుగాదికిన్నతుల్
సీస..
క్రోధి వత్సరము సంక్షోభను బాపియు
సంపదల్ గూర్చును సర్వులకును
మదమత్సరము లుడ్గి మర్యాద పెంపొంది
శివము చేకూర్చును చెలువు మీర
వర్షముల్ గురిసియు వాగులు వంకలు
పారగ జోరుగ పల్లెసీమ
పాడి పంటలతోడ పరవశ మొందుచు
సౌభాగ్య లక్ష్మితో ప్రాభవముగ
గీ..
ప్రేమభావంబు బొంగగ బీదసాద
ప్రజలు ధనవంతులనియెడి బేధ భావ
ముడిగి యందరమొక్కటే యొడి యటంచు
వరలు చుందురు క్రోధిసంవత్సరమున...

## మెదక్ ఎంపీగా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

**టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి**
**నవ తెలంగాణ - సిద్దిపేట**



మెదక్ ఎంపీగా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనీ, మెదక్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గల్లో భారీ మెజార్టీ ఇవ్వాలని, దానికోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. నాయకులు అందరు సమన్వయంతో కలిసి పనిచేసి తెలంగాణ తల్లి సోనియా గాంధీకి బహుమతిగా 17 ఎంపీ స్థానాలు ఇస్తామని అన్నారు. 10 సంవత్సరాల మోడీ పరిపాలనలో దేశంలో ఎలాంటి సంక్షేమం జరగలేదనీ, కాంగ్రెస్ స్థాపించిన సంస్థలను మోడీ అమ్మేసి, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసి, వ్యాపారులకు దోచిపెట్టారని అన్నారు. 10 సంవత్సరాల నుండి బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనీ, విభజన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందనీ అన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు వేరువేరు కాదని, పార్టీలు వేరు అయినా వాటి ఆత్మ ఒక్కటేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయార్ నిర్మాణ సమయంలో రైతులకు రావాల్సిన పరిహారం చెల్లింపు విషయంలో తీవ్ర అన్యాయం చేసాడని, ఏ అర్హత ఉంది అని ఎంపీ టికెట్ కేటాయించారో ప్రజలకు చెప్పి, ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, చందు, దిలీప్ కుమార్, వెంకటరెడ్డి, వీరారెడ్డి, అఖిల్ గౌడ్, ప్రకాష్, రాజు, విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ -నంగునూరు**



సిద్దిపేట కొండ భూదేవి-కొండ మల్లయ్య గార్డెన్ లో జరిగిన యువత,విద్యార్థి సన్నాహక సమావేశానికి నంగునూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం తరలివెళ్లారు. బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి తెలిపారు.యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## 'పొద్దు తిరుగుడు కొనుగోలు వేగవంతం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం'



**నవతెలంగాణ-తొగుట**

పొద్దు తిరుగుడు కొనుగోలు వేగవంతం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సిలువేరు మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన పొద్దు తిరుగుడు కొనుగోలు వేగవంతం చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజమల్లుకు రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు జాప్యం చేయడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపిం చారు. గత 15 రోజులుగా పొద్దుతిరుగుడు కొను గోలు నిలిచిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండి పడ్డారు. రాబోయే రెండు రోజులలో పొద్దుతిరుగు డు కొనుగోలు ప్రారంభించక పోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున కలెక్టరేట్ను ముట్టడిస్తామని ప్రభుత్వా న్ని హెచ్చరించారు. గత పది రోజులు ధాన్యం కొనుగోలు నడిస్తే అందులో దాదా పు గా 222 మంది రైతుల వద్ద 5500 బ్యాగులలో దాదాపుగా 2700 వందల క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. రానున్న రెండు మూడు రోజులలో వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళనకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభు త్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసిం దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు బోధనం కనకయ్య మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బండారు రమేష్ గౌడ్, మంగ యాద గిరి, సంతోష్, నాయకులు మంగ నర్సింలు, వెంక టేశం, యాదగిరి, సుభాష్, బైరారెడ్డి, పబ్బతి వెంకట రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్లో ఇతరుల పార్కింగ్ వాహనాలను తొలగించాలి

**ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్**



**నవతెలంగాణ- గజ్వేల్**

గజ్వేల్ సమీకృత మార్కెట్ పార్కింగ్ చేస్తూ అక్కడకు వస్తున్న వ్యక్తులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్ అన్నారు. సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతి రోజూ వందల మంది కూరగాయలు, పండ్లు, పూలు విక్రయిస్తున్న గజ్వేల్ సమీకృత మార్కెట్ లో నిఘా పెట్టాలన్నారు..దీనికి కారణం బయట వ్యక్తులు పార్కింగ్ నెపంతో అక్కడ వాహనాలు పార్క్ చేయడం వల్ల కూరగాయలకు వస్తున్న ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. మార్కెట్ సంబంధం లేని వ్యక్తులు గంటలు తరబడి పార్కింగ్ చేసి ముచ్చట పెడుతూ ఇతరులకు ఇబ్బంది చేస్తున్నారని ఆయన అన్నారు. అలాంటివారిని మార్కెట్ సిబ్బంది గుర్తించాలని ఆయన కోరారు..పోలీసులు అప్పుడప్పుడు సంచరించాలని ఆయన కోరారు. అంతే కాకుండా మార్కెట్ అధికారులు కూడా పార్కింగ్ చేస్తున్న వారిని ఆరా తీయాలని ఆయన కోరారు. సీసీ కెమెరాలు సరిదిద్దాలని ఆయన కోరారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యునిగా గ్యార వంశి



**నవతెలంగాణ -సిద్దిపేటరూరల్**

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఐదో మహాసభలు సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కొండం సంజీవ్ కుమార్ అధ్యక్షతత జరిగాయి. జిల్లా మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు నూతన కమిటీని ప్రకటించారు. దానిలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ నుంచి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ గా గ్యార వంశీ ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో విద్యారంగ సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోని పరిస్థితిలో విద్యాశాఖ అధికారులు ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పిజి కళాశాల ఏర్పాటు చేయాలని మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి పర్మిషన్ లేకుండా నడుపుతున్న పాఠశాలల కళాశాలలుపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

- అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ యువత విద్యార్థి సమావేశంలో హరీశ్ రావు

**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేట వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు ఎత్తుకెళ్లారనీ, 150 కోట్ల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలని హరీశ్ రావు తెలిపారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేటలోని కొండ మల్లయ్య గార్డెన్స్ లో సిద్దిపేట నియోజకవర్గ స్థాయి యువత, విద్యార్థి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని, ఒక్కసారైనా రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా అని ప్రశ్నించారు. ఒక్క పరీక్షనైన నిర్వహించారా, మా హయాంలో ఉద్యోగాలు వొస్తే మీరిచ్చినట్లు చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. తెలంగాణ వొద్దు అంటూ గన్ను ఎక్కుపెట్టిన వ్యక్తి రేవంత్ అని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం బాధాకరమన్నారు. 18 గంటలు మీకోసం పనిచేశా అని, మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న ఊపిరి ఉన్నంత వరకు మీకోసం పనిచేస్తా అని అన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకుందామన్నారు.

### కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేనా

కేసీఆర్ లేకుంటే తెలంగాణ వొచ్చేనా అని హరీశ్‌రావు అన్నారు. నల్లధనం తెస్తానని, దేశవ్యాప్తంగా ఉద్యోగాలు ఇస్తామని, ఎన్నో వాగ్దానాలు చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మోడీ ఒకటైన నెరవేర్చరా అని ప్రశ్నించారు. సొంతంగా రూ 2వేలు పెన్షన్ ఇస్తానన్న రఘునందన్ రావు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ ఒక్క నెల మీరు కష్టపడండి నాలుగున్నర సంవత్సరాలు మీకు అందుబాటులో ఉంటానని యువతను కోరారు. మాజీ కలెక్టర్‌గా వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితమేనని, యువత పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని, సిద్దిపేటలో ఖ్యాతి గాంచిన వెంకట్రామరెడ్డికి పార్లమెంటుకు ఎంపీగా ఎన్నికయ్యేలా చూడాలన్నారు. హమాలీ కార్మికుడి బిడ్డలకు ఎంబీబీఎస్ సీట్లు వొస్తే..వారికి అండగా నిలిచారని, అనాథలు రాధా రాధికలకు అండగా ఉన్నారన్నారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాత్రి పగలు పనిచేశారనీ గుర్తు చేశారు. 6 గ్యారంటీ లు ఏమాయే అని, 100 రోజులు గడిచినా రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మీ పింఛన్, 4 వేల ఫించన్ అందుకోనోళ్లు..వరి బోనస్ రానోళ్లు ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు. దేవుడు అందరి వాడనీ, సిద్దిపేటలో ఎన్నోదేవాలయాలు నిర్మించామన్నారు. రఘునందన్‌ను దుబ్బాకలో చిత్తుగా ఓడించారన్నారు. జిల్లాలు రద్దు చేస్తానంటున్న రేవంత్ కు ఓట్లు రద్దు చేయాలన్నారు.

### యువత కీలక పాత్ర పోషించాలి

మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ మీరందరూ సైనికుల్లా ముందుకు సాగాలని, తన విజయంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. ఒక కలెక్టర్ ఎంపీ అవుతున్నారంటే మనకు గర్వకారణమన్నారు. కేసీఆర్, హరీశ్ రావుల సహకారంతో సిద్దిపేట జిల్లాను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దామని అని అన్నారు. మీలాంటి యువకుల కోసమే 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తున్నానని, మీ అందరికి సుశిక్షులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తానన్నారు. 6 మాసాల కొకసారి జాబ్ మేళా ఏర్పాటు చేసి, ఉద్యోగ, ఉపాధి, శిక్షణ అందిస్తమన్నరు. 7 నియోజకవర్గములలో తలా 2 కోట్లు వెచ్చించి 7 ఫంక్షన్ హాళు నిర్మిస్తామని, బీఆర్ఎస్ తో పాటు నిరుపేదలకు కేవలం రూపాయికి ఫంక్షన్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణ గణాలను చూడాలన్నారు. ఎన్నికల్లో ఎడ్ల బండ్లు, నిరుద్యోగ భృతి, పింఛన్, ఆసుపత్రి నిర్మాణం చేస్తానని ఎమ్మెల్యేగా గెలిచి మోసం చేసిన రఘునందన్‌కు మొన్నటి ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. 35 రోజులు మీరు పనిచేస్తే 5 ఏళ్ళు మీ వెంట ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి, యువత విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పీఎం, సీఎం ఎజెండా ఒక్కటే

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**నవతెలంగాణ-గజ్వేల్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరిదీ ఒకటే ఎజెండా అని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పది సంవత్సరాలుగా మోడీ ఏమి చేయలేదన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అమలు చేయడం కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు. మోడీ హయాంలో ధరలు ఆకాశంలోని వెళ్లినట్లు ఆయన విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కేటాయించినప్పటికీ తగు బస్సులు ఇవ్వలేదన్నారు. పెన్షన్ పెంచుతామని ఇప్పటి వరకు పెంచలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు నిర్మించినట్లు ఆయన చెప్పారు. ప్రజలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ నెల జగదేవ్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నరేష్ గుప్తా, సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, చంద్రశేఖర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కనకయ్య గౌడ్



**నవతెలంగాణ-మర్కుక్**

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ కేసీఆర్ పది సంవత్సరాల నియంత పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. 6 గ్యారంటీలు పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారమే 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, సిఎం రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వనున్నామన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు డెస్కులు బహుకరణ



**నవతెలంగాణ-రాయపోల్**

పాఠశాల అభివృద్ధి కోసం సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న సంకల్పంతో బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సభ్యులు కెవిఎస్ సాయికుమార్, రోటరీక్లబ్ వ్యవస్థాపక సభ్యులు విక్రమ్ మెహత ప్రాథమిక పాఠశాలలకు డెస్కులను అందజేశారని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తం రెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లు తెలిపారు. సోమవారం రాయపోల్ ప్రాథమిక పాఠశాల, ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలకు డెస్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తారని వారందరికీ ప్రభుత్వం కల్పించే సార్వత్రిక ప్రాథమిక విద్య పూర్తి స్థాయిలో అందడానికి తమ వంతు సహకారంగా బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవా సమితి, రోటరీ క్లబ్ కృషి చేయడం అభినందనీయమన్నారు. రాయపోల్ ప్రాథమిక పాఠశాలకు 65, ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు 16, అదేవిదంగా గజ్వేల్ మండలం సంగుపల్లి ప్రాథమిక పాఠశాలకు 20 డెస్కులు అందించారన్నారు. ఈ డెస్కులు అందించడానికి సహకారం అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ తులసిదాస్‌కి, బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవాసమితి సాయికుమార్, రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు విక్రమ్ మెహతాలకు ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంరెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, సంగుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మైనార్టీ సెల్ ఎన్నికల పరిశీకుడిగా ఇమ్రాన్ అలీ



**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేట అసెంబ్లీ పార్టీ మైనార్టీ సెల్ ఎన్నికల పరిశీకుడిగా ఇమ్రాన్ అలీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ పరానాజ్మీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ అలీ మాట్లాడుతూ పార్టీ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మెదక్ పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఫరానాజ్మీ , సిద్దిపేట నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా ప్రశాంత్



**నవతెలంగాణ-గజ్వేల్ :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా మెదక్ పార్లమెంటు విద్యార్థి విభాగానికి గజ్వెల్‌కి చెందన ఎన్ ఎస్‌యుఐ కార్యదర్శి రాచకొండ ప్రశాంత్‌ని పార్లమెంట్ ఇంచార్జి నియమించినట్లు ఎమ్మెల్సీ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ విలేకరులతో మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నెరవేరుస్తారని, మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుంవేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## నాయిబ్రాహ్మణ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా రవి



**నవతెలంగాణ-కోహెడ**

కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో సోమవారం నాయిబ్రాహ్మణ సంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా గడ్డం రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షునిగా గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రావణపెల్లి రాజేశం, కోశాధికారిగా శ్రావణపల్లి సందీప్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కులస్థులకు అందేలా సహకరిస్తానన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 16న ఇసుక వేలంపాట

**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నెల 16న ఇసుక వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగంతో కలిసి ఆయన మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా రాజగోపాల్ పేట పోలీసులు, రెవిన్యూ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆ ట్రాక్టర్లలో ఉన్న ఇసుకను తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో డంప్ చేశామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ఇసుక వేలంపాటను ఈ నెల 16న ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వారు మొదట యాభై శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాటలో ఎక్కువ మొత్తంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వెంకటరామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



**కాంగ్రెస్ పార్టీ నేతలు పూజల హరికృష్ణ, ఆత్తు ఇమామ్**

**నవ తెలంగాణ - సిద్దిపేట**

మాజీ సిద్దిపేట కలెక్టర్, ఎమ్మెల్సీ, మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామరెడ్డి ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తూ, లొంగదీసుకుని, పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు గుట్టు చప్పుడు కాకుండా సమావేశం నిర్వహించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు ఆత్తు ఇమామ్ ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి వివిధ శాఖల అధికారులతో బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి రహస్యం సమావేశం నిర్వహించారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో కలెక్టర్ గా విధులు నిర్వహించిన ఆయన పరిచయం ఉన్న అధికారులకు అందరికీ ఫోన్ చేసి సమావేశం నిర్వహించి, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు దొంగ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. వివిధ శాఖల ఐకెపి, కరెంటు, కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ ఉద్యోగులతో రహస్య సమావేశం జరుగుతుంటే నిఘా ఉంచాల్సిన ఎన్నికల అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు. విషయాన్ని సిద్దిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ దృష్టికి తీసుకువెళ్లినా కనీసం స్పందించలేదని అన్నారు. కొందరు ప్రభుత్వ అధికారులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి ఇలాంటి చర్యలు పాల్పడడం మంచిది కాదని అన్నారు. సిద్దిపేటకు చెందిన మీడియా మిత్రులు కవరేజ్ చేయకుండా పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడంతో పోలీసులు రెడ్డి ఫంక్షన్ హాల్ లోని సీసీ కెమెరాల ఫుటేజ్ ని తీసుకొని పరిశీలిస్తున్నారని అన్నారు. సీసీ కెమెరా ఫుటేజ్ లో సుడా మాజీ చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి ఓట్లు దండుకునేందుకు అధికారులను ప్రభావితం చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకునేలా కోరుతామని అన్నారు. రహస్య సమావేశంలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఐకెపి ప్రభుత్వ ఉద్యోగులకు ఓట్లు వేస్తే వారికి 50 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చినట్లు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు చెప్పారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన ఇంకా సిగ్గు రాలేదని అన్నారు. వరి ఏస్తే ఉరేనని చెప్పిన వెంకటరామిరెడ్డి ఏం మొహం పెట్టుకుని రైతుల వద్దకు వెళ్తారని అన్నారు. రహస్య సమావేశం నిర్వహించి ఓట్లు కొనాలని చూస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆర్డీవో కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, నజ్జు, అశోక్, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం



**నవతెలంగాణ-సిద్దిపేట**

వాసవి క్లబ్, యూత్ క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని, కుల మతాల కు అతీతంగ సమాజానికి సేవ చేయడమే వాసవి క్లబ్స్ లక్ష్యమని రీజియన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం అధికారిక పర్యటన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 11 మందికి రూ.300ల పెన్షన్, 10 మంది నిరుపేదలకు 10 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. పెన్షన్ చింత రాజేంద్రప్రసాద్ సహాయంతో, అన్నపూర్ణ పథకం మాంకాల నవీన్ సహాయంతో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్‌లు చింత రాజేంద్రప్రసాద్, తోడుకునూరి కృష్ణవేణి, సీనియర్ నాయకులు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, యాదా శ్రీనివాస్, రేపాక శ్రీనివాస్, బాలయ్య మరియాల వీరేశం, సత్యనారాయణ, వెంకటేశం, రాజు, రఘు, వెంకన్న, శంకర్, దుర్గయ్య, నాగేందర్, శివ, సంతోష్, మణి పవన్, సతీష్, గురు చరణం, వాసవి క్లబ్ యూత్ క్లబ్ అధ్యక్షులు చకిలం రవీందర్, అరవపల్లి హరికిరణ్ పాల్గొన్నారు

## కోర్టు ప్రారంభోత్సవానికి సహకరించాలి

- మాజీ ఎమ్మెల్యేను కలిసిన అడ్వకేట్స్



**నవతెలంగాణ-చేర్యాల:** మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని చేర్యాల న్యాయవాదుల అడ్‌హక్ కమిటీ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేర్యాలలో కోర్టు ప్రారంభోత్సవానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ప్రారంభోత్సవానికి కావలసిన సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రతాప్ రెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రాంత న్యాయవాదుల అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఆరెళ్ళ వీరమల్లయ్య, కో-కన్వీనర్లు గాజుల రవీందర్, మెరుగు రమేష్ , న్యాయవాదులు గూడెపు శ్రీధర్, నీరటి వెంకటేష్, నల్లగొండ సంతోష్, మోకు రాజు రెడ్డి, దర్శనం ప్రశాంత్, గుస్క వెంకటేష్, పొన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏఎస్ఐ శంకర్ రావు సోమవారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వకూడదని విద్యార్థులకు ఏఎస్ఐ శంకర్ రావు సూచించారు. కానిస్టెబుల్ రాజేందర్ నాయక్, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## సహచరుడికి బాసటగా ఫోటో గ్రాఫర్స్



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రానికి చెందిన ఫోటో గ్రాఫర్స్ అసోషియేషన్ సభ్యుడు మొగిలి రమేశ్ ఇటివల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సోమవారం మండల ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ కార్యవర్గ సభ్యులు బాధితుడిని పరామర్శించారు. తమవంతు సహయంగా రూ.5 వేల నగదును బాధితుడికి అందజేసి బాసటగా నిలిచాడు. అధ్యక్షుడు బండిపెల్లి నరేశ్, జక్కుం రవీందర్, ఎడ్ల నరేశ్, టేకు రమేశ్, రాజు, కుమార్, రాజేశ్, శంకర్, దిలిప్, బాబు, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉగాది చిత్రం ఆవిష్కరణ




**నవతెలంగాణ-సిద్దిపేట**

ఉగాది పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ వారు ఉగాది శ్రీ క్రోధి నామ సంవత్సర చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖ రుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్ రూబీనారుస్తుం, రోహిం రుస్తుం, మహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్‌కు సన్మానం



**నవతెలంగాణ-బెజ్జంకి**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి రామ్ నరేశ్ తివారీ సోమవారం సన్మానించారు. రామ్ నరేశ్ తివారీ బండి సంజయ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బండి సంజయ్‌కు శాలువ కప్పి సన్మానించినట్టు కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి తెలిపారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, నిరంజన్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నట్టు అయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేందర్



**నవతెలంగాణ - కొండపాక**

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన అనంతుల నరేందర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సోమవారం హైదరాబాదులోని ప్రజా భవన్ వద్ద టి పి సి సి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నియామక పత్రాన్ని నరేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక కుకునూర్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు , వాసరి లింగారావు , విరుపాక శ్రీనివాస్ రెడ్డి . మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బి.పర్శరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున్ డి.మల్లేశం, కె.సాలయ్య , కోఆర్డినేటర్ చిరంజీవి,దుద్దెడ అధ్యక్షుడు అఖిల్ తదితరులు ఉన్నారు.

## సబ్బు బిళ్ల మీద ఉగాది చిత్రం వేసిన రామకోటి రామరాజు



**నవ తెలంగాణ -గజ్వేల్ :** గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఉగాదిని పురస్కరించుకుని ఉగాది చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరం అందరికి శుభాకాంక్షలు కలగాలని, తీపి చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం అని అన్నారు.

## మర్పడగ క్షేత్రంలో సోమవతీ అమావాస్య వేడుకలు



**నవ తెలంగాణ - కొండపాక**

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో సోమవారం సోమవతీ అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్షేత్రం నిర్వాహకులు హరినాథశర్మ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం అయింది. సోమవారం అమావాస్య కలిసి రావడం విశేషమైన పర్వదినమని క్షేత్ర నిర్వాహకులు సిహెచ్ హరినాథశర్మ అన్నారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు సిల్వేరు శ్రీనివాస్ , మర్యాల రవీందర్, నేతి సురేష్ పాల్గొన్నారు.